# శ్రీ
# వెంకయ్యస్వామి
# వారి భజన



కాపాడవయ్యా వెంకయ్య స్వామి ||కా||
శ్రీ గొలగమూడిలో కొలువున్న స్వామి ||కా||
అగ్ని గుండములోన - వెలుగొందు స్వామి ||కా||
అన్నదాన ప్రియనే - ఆనంద స్వామి ||కా||
సకల సౌఖ్యాలు ఇచ్చేటి స్వామి ||కా||
కోరిన వరము, నొసగేటి స్వామి ||కా||
సమర్థ సద్గురు శ్రీ స్వామి నాథ ||కా||
బ్రహ్మ తేజస్వీ బ్రహ్మాండనాథ ||కా||
త్రిమూర్తి రూపా త్రినాథ దేవా ||కా||
ప్రాణశక్తిలో కొలువైన స్వామి ||కా||
అఖిలము, నీవైన - సర్వాంతర్యామి ||కా||
మోహ, మదాలు తొలగించు స్వామి ||కా||
మా తల్లి, తండ్రి నీవేను స్వామి ||కా||
మా తోడు నీడగ నడిపించుస్వామి ||కా||
సర్వదేవతా రూపము నీవే ||కా||
కొలచిన వారి దేవుడ నీవే ||కా||
ఆపద బాపేటి దైవము నీవే ||కా||
సకలము నీవైన సర్వాంతర్యామి ||కా||
వేలి ముద్రతోనే - వేదన తీర్చే ||కా||
విశ్వమంతా నిండి - వెలుగొందు స్వామి ||కా||
చూపులేని వారి దీపము నీవే ||కా||
ఆపద తీర్చేటి, అనాథనాథ ||కా||
దీనుల పైన దయగల స్వామి ||కా||



సమర్థ సద్గురు శ్రీ స్వామినాథ ||కా||
విశ్వప్రాణాయ శ్రీ స్వామి నాథ ||కా||
తులసమ్మను కాచి, బ్రోచిన స్వామి ||కా||
నీపాద సేవయే నిజమైన ధ్యానం ||కా||
చరణమే శరణం, దేవాదిదేవా ||కా||
ముక్కోటి దేవుళ్ళు నీ రూపమయ్యా ||కా||
రాముడు నీవే, కృష్ణుడు నీవే ||కా||
ఆపద్బాంధవ - శ్రీ గురునాథా ||కా||
సాధన మార్గాన్ని చూపిన దేవా ||కా||
శ్రీ గొలగమూడి, ఆశ్రమవాసి ||కా||
సర్వయోగముల రూపము నీవే ||కా||
కలియుగ నాథ కామితఫలదా ||కా||
వీరరాఘువ, స్వామివి నీవే ||కా||
పంచ భూతాలను , శాసించు స్వామి ||కా||
బ్రహ్మాండాలను, సృజించు స్వామి ||కా||
సంకల్ప మాత్రాన కనిపించు స్వామి ||కా||
సాధురూపాయ శ్రీ స్వామి నాథ ||కా||
శ్రీ రామ చంద్రాయ, శ్రీ గురునాథా ||కా||
శ్రీ భక్త బృంద వందిత స్వామి ||కా||
విశ్వమే దేహమై వెలుగొందు స్వామి ||కా||
చైతన్య రూపాన వెలుగొందు స్వామి ||కా||
అన్ని జీవుల్లో, ఆత్మవు నీవే ||కా||
సర్వత్ర నిండిన సర్వాంతర్యామి ||కా||

సృష్టి యజ్ఞమే నీవైన స్వామి ॥కా॥
జ్ఞాన స్వరూపా శ్రీ యోగనాథా ॥కా॥
నాదోపాసన చేసిన స్వామి ॥కా॥
ధర్మమే తానైన శ్రీ ధర్మతేజా ॥కా॥
త్రికాల జ్ఞానివై, వెలుగొందు స్వామి ॥కా॥
అవధూత భగవాన్ వెంకయ్య స్వామి ॥కా॥
మోక్షము నిచ్చి బ్రోచేటి స్వామి ॥కా॥
సచ్చిదానంద స్వరూప స్వామి ॥కా॥
ముక్తిమార్గము చూపించుస్వామి ॥కా॥
దత్తావతార, దత్తావధూత ॥కా॥
సమర్థ సద్గురు శ్రీగురు స్వామి ॥కా॥
సర్వరోగాలు, బాపేటి స్వామి ॥కా॥
పిలిచితే పలికేటి, చల్లని స్వామి ॥కా॥
విష్ణుస్వరూపా, శ్రీ గురునాధ ॥కా॥
ఈశ్వర రూపా, శ్రీ గురుదేవా ॥కా॥
పంచభూతాల - వెలుగొందు స్వామి ॥కా॥
విశ్వమే దేహమై వెలుగొందు స్వామి ॥కా॥
వేలాది భక్తుల బ్రోచిన స్వామి ॥కా॥
కామ క్రోధాలు అణిచేటి స్వామి ॥కా॥
నీపై భక్తిని కలిగించు స్వామి ॥కా॥
మా గురువు, మా దైవం నీవే స్వామి ॥కా॥
మా కంటి వెలుగైన, మమ్మేలు స్వామి ॥కా॥
తలచిన వారి, తలపు నీవే ॥కా॥



సకల జీవుల్లో కొలువైన స్వామి ॥కా॥
నీ రక్ష, మాపాలి శ్రీరామ రక్ష ॥కా॥
విభూధి తోనే - సంపదలిచ్చే ॥కా॥
నడవలేని వారి చేయూత నీవే ॥కా॥
దిక్కులేని వారి దైవము నీవే ॥కా॥
చేయెత్తి మ్రొక్కిన చేయూత నీవే ॥కా॥
దీనబాంధవా - దేవాది దేవా ॥కా॥
రోసిరెడ్డికి చూపునిచ్చిన ॥కా॥
నీ నామ ధ్యానమె, నిత్య సౌభాగ్యం ॥కా॥
ఓ దేవదేవ - మహానుభావా ॥కా॥
సిద్ధాయ నమః శ్రీ గురునాథ ॥కా॥
శ్రీరామ కృష్ణ లీలారూపా ॥కా॥
అనాధ రక్షక శ్రీ గురునాధ ॥కా॥
అవధూత గానే - చరించుస్వామి ॥కా॥
యోగేశ్వరా - శ్రీ యోగినాధ ॥కా॥
ఏడుకొండల స్వామివి నీవే ॥కా॥
సర్వాదార సంసేవితాయ ॥కా॥
పుణ్యతీర్థాల వెలుగొందుస్వామి ॥కా॥
సర్వజీవుల కాచేటి స్వామి ॥కా॥
మహనీయమూర్తి శ్రీ స్వామి నాధ ॥కా॥
లోకాల నేలేటి, శ్రీ సాయినాధ ॥కా॥
నాల్గు దిక్కులు నిండిన స్వామి ॥కా॥

విశ్వానికంతా సాక్షివి నీవే ||కా||

పరమాత్మనీవే - పరమార్థ మీవే ||కా||

నిర్గుణాయ నమః శ్రీ సాయినాథ ||కా||

సర్వశాస్త్రముల వెలుగొందుస్వామి ||కా||

వ్యాధితో బాధలు తీర్చేటి స్వామి ||కా||

ఆధ్యాత్మబోధ చేసిన స్వామి ||కా||

నారాయణ మంత్రంలో నివసించు స్వామి ||కా||

గొలగమూడిలో కొలువున్న స్వామి ||కా||

కోరిక తీర్చి, కాచేటి స్వామి ||కా||

ఆత్మజ్ఞానము, కలిగించు స్వామి ||కా||

మాపాలి దేవా, మమ్మేలు స్వామి ||కా||

కలియుగనాథా, కరుణించు స్వామి ||కా||

సర్వదేవతా రూపం నీవే ||కా||

నమ్మిన వారిని దయతో కాచే ||కా||

కాపాడవయ్యా - వెంకయ్య స్వామి ||కా||

కరుణించవయ్యా వెంకయ్య స్వామి ||కా||

ప్రతి వచనమునకు కాపాడవయ్యా వెంకయ్యస్వామి
కలిపి చదువవలెను.







ఓం జయ జగదీశ హరే - స్వామి జయ జగదీశ హరే

భక్తజనుల సంకటముల - దాస జనుల సంకటముల

క్షణమున - తీర్చెదవే ||ఓం||

1. దుఃఖములన్నియు బాపి - సత్ఫలమిచ్చెదవే
స్వామి సత్ఫల మిచ్చెదవే
సుఖ సంపదలే ఒసగి - సుఖ సంపదలే ఒసగి
శ్రమ శమియించెదవే - ఓం జయజగదీశ హరే

2. తల్లియు , తండ్రియు నీవె - శరణము నీవే కాదా
స్వామి శరణము నీవె కదా
ఎఱుగను వేరే దైవం - ఎఱుగను వేరే దైవం
నీదే నా భారం - ఓం జయజగదీశ హరే

3. నీవే, నిజపరమాత్మ - సర్వాంతర్యామీ
స్వామి సర్వాంతర్యామీ
పరబ్రహ్మ పరమేశ్వర - పరబ్రహ్మ పరమేశ్వర
ఓ... సకలాధారా.... ఓం జయజగదీశ హరే

4. కరుణాపారా వారా - లోకపాలకుడ నీవె
స్వామి పాలకుడవు - నీవే
నే అజ్ఞానిని స్వామి - నే అజ్ఞానిని స్వామి
కృపతో కావుమయా - ఓం జయజగదీశ హరే

5. నీ గుణ గాన మనంతము - నీవే జీవాధారి
స్వామి జీవాధారివిలే...
ఏ విధి ఇత్తువో దయతో - ఏ విధి ఇత్తువో దయతో
నాకిక, సద్బుద్ధీ - ఓం జయజగదీశ హరే

6. బంధ పీడలను బాపి, నా అండవు నీవే......
స్వామినా అండవు నీవే
కావర చేతులు చాచి - కావర చేతులు చాచి
ద్వారము వేచేను - ఓం జయజగదీశ హరే
7. విషయ వికారము నాపి - దురితము పోనీరా
స్వామి దురితము పోనీరా....
శ్రద్ధా భక్తిని పెంచే - శ్రద్ధా భక్తిని పెంచే
సద్గురు పదమేరా - ఓం జయజగదీశ హరే
8. పూర్ణ హృదయ ప్రియ, హారతి - గైకొను ఈ వేళా
స్వామి గైకొను ఈ వేలా
నమః (హ) శివానంద స్వామి
నమః (హ) శివానంద స్వామి
సుఖ సంపదలీవా - ఓం జయజగదీశ హరే

ఓం జయ జగదీశ హరే - స్వామి జయ జగదీశ హరే
భక్తజనుల సంకటముల - దాస జనుల సంకటముల
క్షణమున- తీర్చెదవే - ఓం జయజగదీశ హరే

ఓం జయ జగదీశ హరే - స్వామి జయ జగదీశ హరే
భక్తజనుల సంకటముల - దాస జనుల సంకటముల
క్షణమున - తీర్చెదవే - ఓం జయజగదీశ హరే

శివరాం ఆఫ్‌సెట్ ప్రింటర్స్, నెల్లూరు. ఫోన్ : 323419